ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18-09-2024 సమయం 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే జమిలీ ఎన్నికల సిపార్సులను కేంద్ర కేబినెట్ ఈరోజు ఆమోదించింది.

2. తెలంగాణ రాష్ట్రంలో కొత్త సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆవిష్కరించారు.

3. జాతీయ పోలీసు అకాడమీ లో శిక్షణ పూర్తి చేసుకున్న 76 వ బ్యాచ్ రెగ్యులర్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ ను నేషనల్ పోలీస్ అకాడమిలో ఎల్లుండి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమీక్షించనున్నారు.

4. రాష్ట్రంలో ఆరు గ్యారంటీను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని రాజ్యసభ సభ్యుడు బీజేపీ సీనియర్ నాయకుడు డా.లక్ష్మన్ ఆరోపించారు.

**CABINET-DECISIONS:**

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే జమిలీ ఎన్నికల విధానంపై ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ సిఫారసులను కేంద్ర కేబినెట్ ఈరోజు ఆమోదించింది. సామాచార ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ మాట్లాడుతూ.. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ సంబంధిత భాగస్వామ్య పక్షాలు, రాజకీయ పార్టీలు, నిపుణులతో సమగ్ర చర్చలు జరిపిందని అన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక కింద రెండు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారని.. మొదటి దశలో లోక్ సభకు, శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ తర్వాతి వందరోజుల్లో స్థానిక సంస్థలైన పంచాయతీరాజ్, పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. దేశ విజ్ఞాన సాంకేతిక రంగాలకు ఊతం ఇచ్చే విధంగా చంద్రయాన్-4 వీనస్ ఆర్బిటరీ మిషన్ కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చంద్రునిపైకి మానవ యాత్రకు సంబంధించిన చంద్రయాన్-4 అలాగే శుక్ర గ్రహం వాతావరణాన్ని మరింత లోతుకు శాస్త్రీయంగా అర్థం చేసుకోవడానికి సంబంధించిన వీనస్ ఆర్బిటార్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పెరుగుతున్న వివిధ ఉత్పత్తుల ధరల నియంత్రణకు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రధానమంత్రి అన్నదాత ఆయ్ సురక్షన్ అభియాన్ కొనసాగింపుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ---- NSD

**MSME**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మహిళా సంఘాలు వ్యాపార కార్యకలాపాలను ఆరంభించడానికి, అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వారికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని అన్నారు. ఈ

నూతన విధానం ద్వారా మహిళలకు ఆర్థిక తోడుబాటు అందించి వారి ఎదుగుదలకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని తెలిపారు. మహిళ వ్యాపారస్తులపై దృష్టి సారించడం ద్వారా ఆర్థిక, పారిశ్రామిక రంగాభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇంతవరకు రాష్ట్రానికి MSME విధానమేది లేదని అన్నారు. ఆర్థిక వ్యవస్థకు ఎమ్ ఎస్ ఎమ్ ఈ కీలకమని తెలిపారు. వీటి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందని ఉపముఖ్యమంత్రి తెలిపారు. MSL

**NATIONAL POLICE ACADEMY**

సర్దార్ వల్లభ భాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 76 వ బ్యాచ్ రెగ్యులర్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ ఈనెల 20న జరుగుతుందని నేషనల్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ చెప్పారు. ఈ పాసింగ్ అవుట్ పేరేడ్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమీక్షిస్తారని ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 54 మంది మహిళలు, 134 మంది IPS అధికారులు, 19 మంది విదేశాల అధికారులు ఈ శిక్షణ పూర్తి చేసుకున్నారని ఆయన చెప్పారు. శిక్షణ కాలంలో ఈ సారి కొత్త నేర చట్టాలపై పూర్తి అవగాహన కల్పించినట్లు చెప్పిన డైరెక్టర్, డ్రోన్ పరిజ్ఞానం, డ్రగ్ ట్రాఫికింగ్, క్రిప్టో కరెన్సీ, సైబర్ క్రైం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రత్యేక పోలీసు గ్రేహౌండ్స్ తో ప్రొబేషనర్లను కొంతకాలం అటాచ్ చేసినట్లు పేర్కొన్న NPA డైరెక్టర్ భారత సైన్యం, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో CRPF తో కూడా ప్రత్యేక శిక్షణ అందించినట్లు వివరించారు. ------ MSL 12-33 NOON

**LAXMAN**

రాష్ట్రంలో ఆరు గ్యారంటీను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని రాజ్యసభ సభ్యుడు బీజేపీ సీనియర్ నాయకుడు డా.లక్ష్మన్ ఆరోపించారు. హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని 10 నెలలు గడుస్తున్నా అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. ఎన్నికల హామీల అమలును ఆలస్యం చేసి ప్రజల దృష్టిని కాంగ్రెస్ పార్టీ మళ్లిస్తుందని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రధానమంత్రి కిషాన్ సమ్మాన్ నిధి కింద 9.3 కోట్ల మంది రైతు కుటుంబాలకు 17వ విడత కింద 20 వేల కోట్ల రూపాయలను బ్యాంక్ ఖాతాల్లో జమచేయగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు బంధు పథకం కింద రైతులకు నగదు జమ చేయడంలేదని ఆరోపించారు. -------PN

**APPOINTED**

విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారిని రాణికుముద్మినీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి 3 సంవత్సారాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. గతంలో కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ఆమె ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కొరకు చేపట్టబోయే ప్రతి పాధిత కుల గణన నేపథ్యంలో వారు నియమితులయ్యారు. స్థానిక సంస్థల ప్రత్యేక అధికారుల పాలన స్థానిక సంస్థల కాలపరిమితి కొద్ది నెలల క్రితమే ముగిసి పోవడంతో ఆమె నియామకం ప్రాధాన్యత చోటుచేసుకుంది. -------PN

**SINGARENI**

సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని అటువంటి

వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థల (CID) తో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు. సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో లేదా vig@scclmines.com ఈ -మెయిల్ కు ఆధారాలతో పంపించాలని సూచించారు. సమాచారం ఇచినవారికి 10వేల నజరానా ఇస్తామని అన్నారు. PTC పెద్దపల్లి

**COMMISIONER:**

హైదరాబాద్ లో వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం ఈరోజు ప్రశాంతంగా ముగిసిందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదని చెప్పారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది నిమజ్జన ప్రక్రియ త్వరగా ముగిసిందని, నగరంలోని అన్ని రహదారుల్లో ట్రాఫిక్ ను అనుమతిస్తున్నట్లు తెలిపారు. గత 10రోజుల్లో దాదాపు ఒక లక్షా వినాయక విగ్రహాలను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేశారని తెలిపారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు నగరంలోని 15 వేలమంది ఇతర సిబ్బంది సహా 25 వేల పోలీసులను వినియోగించినట్లు తెలిపారు. ఖైరతాబాద్ లోని అతిపెద్ద విగ్రహ నిమజ్జనానికి సహకారం అందించినందుకు గాను ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీకి సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జన ప్రక్రియకు మద్దతు అందించిన వివిధ ప్రభుత్వ శాఖలకు కమిషనర్ ధన్యవాదములు తెలిపారు. PTC/HYD 11

**MAYOR**

వినాయక చవితి రోజు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి మొదలుకొని నిమజ్జనం వరకు నగరాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు అలుపెరగకుండా కృషి చేసిన జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులను హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ అభినంధించారు. నిమజ్జన ఊరేగింపు రహదారుల వెంబడి చెత్తను తొలగించడానికి 12,500 మంది పారిశుద్య కార్మికులు 24 గంటలు పనిచేశారని కొనియాడారు. నిమజ్జనం కోసం లైన్లలో భారులు  తీరిన భక్తులకు ఆహారం, త్రాగునీటిని జీహెచ్ఎంసీ అధికారులు అందించారు. PTC/HYD 6

**KALESWARAM**

కాళేశ్వరం ప్రాజెక్టు కింద నిర్మించిన మూడు బ్యారేజీ నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై విచారిస్తున్న కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ లో రేపటి నుంచి విచారణ జరపనుంది. విశ్రాంత సుప్రీంకోర్టు జడ్జ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మూడు బ్యారేజీల నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారించనుంది. సాక్షుల వాగ్మూలాన్ని నమోదు చేయడంతో పాటు వారిని ప్రశ్నించనుంది. DESK 8

**HI COURT:**

నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూల్చివేయాలని  తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినందుకు బీఆర్ఎస్ పార్టీకి లక్ష రూపాయల జరిమానా

కూడా విధించింది. కోర్టు ఆదేశాలు వెలువడిన నాలుగు వారాలలోగా జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థకు ఈ మొత్తాన్ని చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. అనుమతి లేకుండా నిర్మించిన ఈ నిర్మాణాన్ని క్రమబద్ధీకరించేందుకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ తిరస్కరించడంతో జిల్లా బీఆర్ఎస్ పార్టీ విభాగం హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన హైకోర్టు జడ్జి జస్టిస్ తడకళ్ల వినోద్ కుమార్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించారు. PTC/NLG 8

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 18th SEPT, 2024**



**CABINET-DECISIONS**: The Union government today accepted the recommendations of the High Level Committee constituted for exploring the idea of One Nation One Election paving the way for simultaneous elections across the country. Briefing media in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said a high level committee constituted under the Chairmanship of former President Ram Nath Kovind held extensive deliberations with stakeholders including political parties and experts. He said it will be implemented in two phases. He said, in the first phase, Lok Sabha and Assembly elections will be held simultaneously while local body's elections like Panchayats and Municipalities will be conducted within 100 days of general elections. The Minister informed that the government has approved Chandrayaan-4 Mission and Venus Orbiter Mission to give boost to the country's science and technology sector. He said the cabinet has also approved the mission to the moon, named Chandrayaan-4 to develop and demonstrate the technologies to come back to Earth after successfully landing on the Moon. He also announced that the Cabinet has